


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 19 అక్టోబర్ 2025





## కమిషనర్ రాకతో మారిన కుప్పం

- కుప్పం అభివృద్ధిలో తనదైన ముద్ర వేసిన కమిషనర్
- సీఎం ఆశయాలను నెరవేర్చడంలో ముందంజ
- స్వచ్ఛభారత్ ప్రాధాన్యంగా ముందుకు సాగుతున్న వైనం
- చెత్త రహిత - ప్లాస్టిక్ రహిత కుప్పమే లక్ష్యం
- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

మిగతా 4లో..

**కుప్పం, మేజర్‌న్యూస్**

కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శం చేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి పురుడు పోస్తున్నారు కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గ కేంద్రం కుప్పం మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా మార్చాలని నిశ్చయించుకున్నారు. అందుకు గాను అభివృద్ధిని పరుగులెత్తించేందుకు కమిషనర్‌గా శ్రీనివాసరావును నియమించారు. శ్రీనివాసరావు కుప్పం మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకోవడంతోనే అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు.

### అభివృద్ధిలో కమిషనర్ శ్రీనివాసరావు ముద్ర...

బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే రాత్రి పగలు నిర్విరామంగా కమిషనర్ కుప్పం అభివృద్ధిలో తన ప్రత్యేక ముద్రను వేశారు. ఓ వైపు ముఖ్యమంత్రి ఆశయాలు, మరోవైపు కమిషనర్‌గా బాధితులు చేపడుతూ



సీఎంతో ప్రశంసాపత్రం అందుకుంటున్న కమిషనర్ శ్రీనివాసరావు



## వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి
# పవిత్ర సమర్పణ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటే శ్వరస్వామివారి ఆలయంలో రెండో రోజైన శనివారం పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు. 8లో..





వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

- సుమారు 125 గ్రాముల బంగారు ఆభరణాలు రికవరీ చేసిన పోలీసులు
- పోలీస్ సిబ్బందికి క్యాష్ రివార్డులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** తమిళనాడులో 30కి పైగా కేసులు ఉన్న అంతరాష్ట్ర దొంగను కుప్పం పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు పోలీసులు దొంగపై నిఘా వుంచి అరెస్టు చేశారు. పలువురు పోలీసులకు రివార్డులు అందజేశారు.

వివరాలు 5లో..



వివరాలు 5లో..

# రెడ్‌బుక్ ఆగడాలను డిజిటల్ బుక్ ద్వారా నమోదు చేద్దాం..

శ్రీకాళహస్తి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో

## తిరుపతి ఎంపీ గురుమూర్తి పిలుపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సరస్వతి ఆడిటోరియంలో శనివారం మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్సిపి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.



## కుప్పం పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛభారత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** స్వచ్ఛభారత్‌ను స్ఫూర్తిగా తీసుకొని కుప్పం పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీఐ శంకరయ్య, ఎస్సై బాబు పోలీసులసిబ్బంది శనివారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు.పోలీస్ స్టేషన్ ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలను తొలగించి దుమ్ము, దూళి, చెత్తను తీసిపడేసి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. సిఐ శంకరయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వారి పరిసరా లను శుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా రోగాల నుంచి బయటపడవచ్చు అన్నారు.



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు పెద్ద ఎత్తున స్వచ్ఛభారత్ కార్యకలాపాలు చేపడుతున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా పోలీస్ స్టేషన్ మొత్తం శుభ్ర పరిచినట్లు తెలిపారు. అంతే కాకుండా వారి వారి పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం కూడా చేపట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యం గా యువత విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ

**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోషపూజ వేద పండితులు మంత్రోచ్ఛా రణ నడుమ వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు ఉపాధ్యక్షులు కృష్ణ స్వామి రాజు, ప్రసాద్ రెడ్డి, కార్యదర్శి, రాజేంద్రరెడ్డి, కోశాధికారులు ప్రసాద్ రాజు, ప్రసాద్ యాదవ్, జనరల్ సెక్రటరీలు, సుబ్బరాయల్‌యాదవ్ సంతానం, ప్రతీత్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బాబు రెడ్డి, మునస్వామి, రమేష్ బాబు భక్తులు పాల్గొన్నారు.



## శని త్రయోదశి పూజలో పాల్గొన్న శంకర్ రెడ్డి దంపతులు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లి కొండేశ్వరస్వామి ఆలయం లో శనివారం నిర్వహించిన శనిత్రయోదశి పూజలో నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల సమయకర్త శంకర్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభరాజు ఆధ్వర్యంలో ఆలయ ఈవో లత పర్యవేక్షణలో ఆలయంలోనే నందీశ్వరునికి ప్రధాన అర్చకులు కార్తికేసన్ బృందం శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు శని త్రయోదశి పూజలు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో నందీశ్వరుని మండపం భక్తులతో కిటకిటలాడింది.



## కళ్యాణ్ రేవులో గల్లంతైన యువకుడు శవం లభ్యం

**పలమనేరు మేజర్ న్యూస్:** కళ్యాణ్ రేవులో గల్లంతయిన యువకుడి శవం ఎట్టికేళ్లకు లభ్యం అయింది. గత మూడు రోజుల క్రితం స్నేహితులతో కలిసి కళ్యాణ్ రేవుకు యూనిస్ (23) ఈతకు వెళ్లడం జరిగింది. అక్కడ ప్రమాదవశాత్తు మృతి చెందినాడు. మూడు రోజులుగా పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారు లు, మూడు రోజులుగా ఆ ప్రాంతాన్ని గాలించారు. శనివారం మధ్యాహ్నం మృతి చెందిన ప్రాంతం నుండి 2 కిలోమీటర్ల దూరంలో ఆ యువకుడి శవం లభ్యమైంది. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పోలీస్ సిఐ మురళీమోహన్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మృతుని కుటుంబానికి వెళ్లి వారి తల్లిదండ్రులను ఓదార్చడం జరిగింది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో అగ్నిమాపక శాఖ అధికారి మనోగరన్, రెడ్డప్ప రెడ్డి, ఫైర్ మాన్, సుమన్, శివరాజ్, యూనస్, యోగానంద్ పాల్గొన్నారు.



## మన నేల కోసం కలిసి నడుద్దాం.. అంజూరు చక్రధర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేసేందు కు, సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కల్పించేందుకు సేనతో సేనాని మన నేల కోసం కలిసి నడుద్దాం అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన పార్టీ నిర్వహించనుంది అని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుంది. మార్పు కోరుకుంటే రాదు – మార్పు కోసం ప్రయత్నిస్తే వస్తుంది. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో పాలుపంచుకు నేందుకు ఈ క్రింద పేర్కొన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, లేదా ఈ లింక్ మీద క్లిక్ చేసి ఇప్పుడే రిజిస్టర్ చేసుకోండి. నవతరం వైపు అడుగులు వేద్దాం జనసేనను ముందుకు నడిపిద్దాం అని కోరారు.

## స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం విరివిగా మొక్కలు నాటుదాం

### వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించి ప్రతిఒక్కరు మొక్కలను పెంచాలి
### జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్రలో భాగం గా తిరుపతి నగరపాలక సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్రపై అందరిచేత ప్రతిజ్ఞ జిల్లా కలెక్టర్ చేపించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల కార్యక్రమం – స్వచ్ఛమైన గాలి–కాలుష్య రహితనగరం– అనే థీమ్‌తో ప్రారంభ మవుతుందన్నారు. ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం తిరుపతి నగరపాలకసంస్థ అధ్వర్యంలో నెహ్రూ మునిసిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసినా"స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర లో నందు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంను నిర్వహించి స్వచ్ఛ మైన గాలి, ఆరోగ్యమైన జీవనం కొరకు శుభ్రమైన గాలిని ఉపయో గించడం కోసం మరిన్ని చెట్లను పెంచాలని అప్పుడే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా ముందుకు వెళ్ళుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. స్వచ్ఛ దీపావళి గ్రీన్ దీపావళి అని ఈ దీపావళికి మనమందరం పర్యావరణ అనుకూల మైన దీపాలు, కొవ్వొత్తులను ఉపయోగించుకోవాలని, కాలుష్య నివారణ దిశగా ప్రజలు ముందు కెళ్ళాలన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్రలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పరిశుభ్రత పాటించడం అత్యంత అవసరమైందని ప్రతి నెల మూడవ శనివారం పర్యావరణహిత కార్యక్రమాలు నిరంతరంగా జరుగుతున్నాయన్నారు. గత ఆరు నెలలుగా ప్రజల, ఉపాధ్యాయుల, అధికారులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని తెలిపారు. గత నెలలో పార్కు ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటడం వంటి చర్యల ద్వారా పరిశుభ్రమైన గాలి వాతావరణం సృష్టించడమే మా లక్ష్యం. గాలి కాలుష్యం తగ్గించడానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారా యణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నారాయణ, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్, ఎస్సీ కార్పొరేషన్ మెంబెర్ కుమారమ్మ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువఅన్వేష్, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థిలో జీవితం ప్రకాశవంతం కావాలి - డాక్టర్ ఆర్.కె.రెడ్డి పిలుపు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చీకటిని తుడిమేసి దీపాల వెలుగు లతో విద్యార్థులు జ్ఞానం సంపాదించి వారి జీవితం భవిష్యత్ లో ప్రకాశవంతం చేసుకోవాలని ఆర్.కె.గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఆర్.కె.రెడ్డి పిలుపునిచ్చారు. ఆర్.కె.గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఉత్సాహంగా శని వారం ముందస్తు దీపావళి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు దీపాలంకరణలు, సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు, నృత్యాలతో అందరినీ అలరించారు. చైర్మన్ డాక్టర్ ఆర్.కె.రెడ్డి,డైరెక్టర్ ఆర్.కె.విమల మాట్లాడుతూ దీపావళి పండుగతో ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. విద్యార్థుల జ్ఞానం అనే దీపాన్ని వెలిగించి తమ భవిష్యత్తును మరింత కాంతివంతంగా తీర్చిదిద్దు కోవాలని అభిప్రాయపడ్డారు. వెలుగు అనేది విజ్ఞానం, ఆశ, ధైర్యానికి ప్రతీక నిలుస్తాయని, ప్రతి విద్యార్థి కృషి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి దీపాలను వెలిగించి అందరికీ స్వీట్లు పంచిపెట్టి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్కే విక్ష ది స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వారపు సంతన సద్వినియోగం చేసుకోండి

### టిడిపి చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి చిన్న బాబు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పరిసర గ్రామాల ప్రజలుకమ్మపల్లి కూడలిలో నిర్వహిస్తున్న వారపుసంతను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధికారి ప్రతినిధి చిన్న బాబు అన్నారు శనివారం కమ్మపల్లిలో వారపు సంతను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన పంటలు సంతలో తెచ్చి అమ్ముకోవాలని సూచించారు కొనుగోలుదారులు కూడా సంతలో దొరికే తాజాకూరగాయలను కొనుగోలు చేసి వినియోగించుకోవాలన్నారు కొనుగోలుదారులు అమ్మకు దారులుకు



వెయ్య ప్రయాసలు లేకుండా సంత ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రైతులు పాల్గొన్నారు.

## ఎస్పీకి తిరుపతి హొటల్ అసోసియేషన్ దీపావళి శుభాకాంక్షలు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా నియమితులైన సుబ్బరాయుడును శనివారం తిరుపతి హొటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను కలిసి దీపావళి పండుగ శు భాకాంక్షలు తెలియజేసి బొకేను అందించారు. ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవి.చౌదరి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు గతంలో ఇక్కడ పనిచేసిన సందర్భంగా తిరుపతి భద్రతపై తీసుకున్న చర్యలను వారు అభినందించారు. దీపావళి పండుగ పోలీస్ సిబ్బంది ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.శాంతి భద్రతలు కాపాడడంలో జిల్లా ఎస్పీ పాత్ర అమోఘమని కొనియాడారు.తిరుపతి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి హొటల్స్ అసోసియేషన్ నేతలు చిల్లీస్ అంజి,రిగాలియా హొటల్ నితిన్ చక్రవర్తి,లోకేష్,కుమారస్వామి రెడ్డి, వంశీ కృష్ణ రెడ్డి, ఓరియన్ శ్రీనివాస్, గ్రీన్ మెరీడియన్ చంద్రశేఖర్ ఇతర హొటల్ యాజమానులు పాల్గొన్నారు.



## రైతులకు యూరియా కార్డులు పంపిణీ



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లిపేడు గ్రామంలో రైతులకు ప్రభుత్వం అందచేస్తున్న యూరియా కార్డులను గ్రామ వ్యవసాయ శాఖాధికారి రవి అందచేశారు. శనివారం మధ్యాహ్నం సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యూరియా పంపిణీ క్రమబద్ధీకరణలో భాగంగా కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ఎకరా ఉన్న రైతుకు మూడు దపాలుగా మూడు యూరియా కట్టలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కౌలు రైతులు తమ ఆధార్‌తోపాటు భూమి హక్కుదారు పత్రాలు, ఆదార్ కార్డులు జత చేసి ఇస్తే వాళ్లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ సురేంద్ర తెలుగుదేశం నాయకులు ముచ్చకాల నందకుమార్, ఎస్‌ఇసి చైర్మెన్ బండి ముర్ళకృష్ణ, యామాల వెంకయ్య, రమణయ్య, రత్నయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశ కో-ఆర్డినేటర్‌గా నాలి



**గూడూరు, మేజర్‌న్యూస్:** భారతీయ యువ సేవా సంఘ్ దక్షిణ భారతదేశం కో-ఆర్డినేటర్‌గా నాలి మధుసూదన్‌యాదవ్ నియమితులైనారు. జాతీయ కమిటీ ఆదేశాల మేరకు నియా మకం చేపట్టినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరిం చిన భారతీయ యువ సేవా సంఘ్ జాతీయ వ్యవస్థాపకులు భరణీ బాలకృష్ణ జీ, జాతీయ అధ్యక్షులు రోషన్ గుప్తా జాతీయ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ సౌరభ్ దాస్ జీ జాతీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎష్ పవార్‌కి సహకరించిన మిగతా జాతీయ పార్టీ నాయకులకి, జాతీయ యువ మోర్చా అధ్యక్షులు మద్ది శెట్టికి మధుసూదన్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన ధర్మకర్తల మండలి సభ్యులు



**గూడూరు, మేజర్‌న్యూస్ :** తూర్పుకనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే నివాసంలో ముత్యాలమ్మ ధర్మకర్తల మండలి సభ్యులు చిల్లకూరు దశరథరామిరెడ్డి, మునిశేఖర్, మేకల కమల కుమార్‌యాదవ్, ఒబ్బాయి శివకుమార్ పలువురు నాయకులు ఎమ్మెల్యేని నందు కలసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు నూతన పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## దుగరాజపట్నం సచివాలయం తనిఖీ



**వాకాడు, మేజర్ న్యూస్:** మండలంలోని దుగరాజపట్నం సచివాలయం ను శనివారం ఎంపీడీఓ సాయి ప్రసాద్ తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా సచివాలయంలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఎనర్జీ అసిస్టెంట్ విధులు పట్ల సరిగ్గా హాజరుకానందువల్ల షోకాజ్ నోటీసు ఇవ్వావలసిందిగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సురేష్ బాబుకు ఆదేశించారు. అదేవిధంగా ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సిబ్బంది విధులు పట్ల ఎలాంటి అలక్ష్యం లేకుండా క్రమశిక్షణతో సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ ఫలాలను అందించవలసిందిగా తెలిపారు, కేటాయించిన సర్వేలను సకాలంలో పూర్తి చేస్తూ మండలాన్ని జిల్లా పరిధిలో ముందంజలో ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దీపావళి పండగను మంచిగా జరుపుకోండి

**- తక్కువ హాని కలిగించే గ్రీన్ కాకర్లను కాల్చండి...**

**- టపాకాయలు పేల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోండి...**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** దీపావళి అంటేనే వెలుగుల పండగ, ఈ దీపావళి పండుగ చీకటిపై వెలుగు చెడుపై మంచి సాధించి విజయాన్ని సూచిస్తుంది. ఈ దీపావళి పండగ ఇల్లంతా కుటుంబ సభ్యులు దీపాలతో అలంకరించి, బాణాసంచా కాల్చి, పిల్లలతో కలిసి ఆనందంగా జరుపుకుంటాము. ఒకరకంగా చెప్పాలంటే ఈ పండగ పిల్లలకి ఎంతో ఇష్టం. దీపావళి పండుగ రోజున బాణాసంచా పేల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటిద్దాం, బాణాసంచా కాల్చేటప్పుడు ముఖ్యంగా జనావాసాలకు, వాహనాలకు, సులభంగా మంటలు అంటుకోని వస్తువులకు దూరంగా ఉన్న సురక్షితమైన విశాలమైన స్థలంలో టపాసులు కాల్చండి. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు పక్కనే ఉండాలి. టపాకాయలు పేలిచేటప్పుడు పొడవైన వధులైన దుస్తులు ధరించాలి. అలాగే వాతావరణానికి హాని కలిగించే టపాకాయలను కాల్చవద్దండి. వీలైనంతవరకు జనాలకు దూరంగా విశాలమైన ప్రదేశంలో టపాసులను కాల్చి ఆనందంగా పండగను జరుపుకుందాం.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఏఎంసి చైర్మన్ , సభ్యులు



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డిని శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పలమనేరు మార్కెట్ కమిటీలు తమకు చోటు కల్పించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు సమావేశమై ప్రమాణ స్వీకారో త్సవ కార్యక్రమంపై చర్చించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆల కుప్పం రాజన్న, డైరెక్టర్లు రుద్రమూర్తి నాయుడు, కుమార్ రఘు, సోమశేఖర్, రెడ్డెప్ప , నదీమ్, శంకరప్ప, నాయకులు రామచంద్ర నాయుడు,రాంబాబు, చంద్రశేఖర్, హరి, బాలాజీ, తదితరులున్నారు.

## ఏర్పేడు రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పనులు త్వరగా పూర్తి చేయాలి - ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఏర్పేడు-వెంకటగిరి జాతీయ రహదారి 565 పై ఏర్పేడు వద్ద నిర్మాణంలో ఉన్న రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పనులను శనివారం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పరిశీలించారు. ఏర్పేడు ఎల్.సి 36 రైల్వే క్రాసింగ్ కారణంగా ఆ రహదారిపై తరచూ ట్రాఫిక్ స్తంభించి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గుర్తించి రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్లు ఆయన తెలిపారు. 2023 లో రూ. 98.76 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం మొదలైనా పనులు ఇంకా నత్తనడకన సాగుతుండటం పట్ల ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మార్గం ద్వారా ప్రతిరోజూ ఐఐటి, ఐజర్ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల విద్యార్థులు, అలాగే వెంకటగిరి, రాపూరు ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నందున రైల్వే క్రాసింగ్ వల్ల తీవ్ర అసౌకర్యంగా ఉందని పలువురు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీ గురుమూర్తి రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జ్ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత జాతీయ రహదారుల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడిన ఎంపీ బ్రిడ్జ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పూర్తయితే ఏర్పేడు-వెంకటగిరి మార్గంలో వాహన రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా, విద్యార్థులు, ప్రయాణికులు, వ్యాపారులు, సరుకు రవాణాకు పెద్ద ఉపశమనం కలుగుతుందని ఆయన తెలిపారు. తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంలో రైల్వే, రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## తెలంగాణ బంద్ కు ఏపీ బీసీ ఉద్యోగుల సమాఖ్య సంపూర్ణ మద్దతు



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను సాధన కోసం చేపట్టిన తెలంగాణ బందుకు రాష్ట్ర బీసీ ఉద్యోగుల సమైక్య సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఏపీ బీసీ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపకులు టి. గోపాల్ తెలిపారు. శనివారం తిరుపతిలో గోపాల్ అధ్యక్షతన బీసీ కులాల సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు బివి కేశవులు, జాతీయ బీసీ విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగేశ్వరరావు, బీసీ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు గణేష్ బాబు ఆధ్వర్యంలో తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం మద్దతు ప్రకటించి నగరంలో ప్రదర్శన చేశారు. అంతకుమునుపు జ్యోతిరావు పూలే విగ్రహం ముందు పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. డాక్టర్ పాపయ్య బీసీ ఉద్యోగ సంఘ నేతలు సుబ్రమణ్యం ఎంవీ ప్రసాద్ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బైకును కారు ఢీకొని ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు




**శాంతిపురం మేజర్ న్యూస్ :** శాంతిపురంలోని పాలారు వంతెన వద్ద జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని కెనమాకులపల్లికి చెందిన వెంకట్రామప్ప, సత్యప్ప బైకుపై వచ్చి కొలిమి దుకాణంలో వస్తువులు కొనుగోలు చేశారు. అక్కడినుండి తిరుగు ప్రయాణమైన వారిని రాజుపేట రోడ్డు వైపు నుండి వచ్చిన కారు ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన వడ్డెర వెంకటరామప్ప (57) అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలతో ఉన్న సత్యప్ప ను స్థానికులు 108 అంబులెన్సు ద్వారా కుప్పం పిఈ ఎస్ ఆసుపత్రికి తరలించారు. దీనిపై రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారులో మద్యం బాటిళ్లు గమనించిన మృతుడి బంధువులు మిత్రులు జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. పోలీసులు నచ్చజెప్పి ఆందోళనను విరమింప చేశారు.

## దళారీ పై కేసు నమోదు

**తిరుమల క్రైమ్ మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనం చేయిస్తానని, తనకు టీటీడీ ఉద్యోగులతో, రాష్ట్ర హోం మంత్రితో పరిచయాలు మెండుగా ఉన్నాయని నమ్మబలికి తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన బజరంగ్ అమన్ గోయల్ అనే వ్యక్తిని మోసగించిన దళారి అశోక్ పై తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీవారి దర్శనం, బస ఏర్పాట్లు చేస్తానని ఫోన్ పే, గూగుల్ పే ద్వారా రూ.4 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు, రూ. పదివేల రూపాయలు అదనంగా డబ్బులు తీసుకున్నాడని, వసతులు కల్పించకపోగా ఫోన్ ఆఫ్ చేయడంతో మోసపోయానని గ్రహించి బజరంగ్ అమన్ గోయల్ టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులకు ఇమెయిల్ ద్వారా ఫిర్యాదు చేశాడు. దీనిపై తిరుమల టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులను పంపిణీ

**- డాక్టర్ పాశిం సునీల్ కుమార్**



గూడూరు, మేజర్‌న్యూస్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూ రైన 35 లక్షల 97 వేల 820రూపాయుల 55 చెక్కులను పంపిణీ చేశారు. శనివారం ఉదయం క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ చెక్కులు పంపిణీ అనంతరం మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం నుంచి సహాయం అందిస్తూ ఆ కుటుంబాలను ఆదుకుంటున్నట్లు తెలిపారు. అనారోగ్య బాధితులు ముందుగానే ఆయా ఆసుపత్రులను నుంచి అవసరమైన చిక్తిస వివరాలు ఖర్చుల వివరాలతో నివేదిక ఇస్తే ఎల్‌ఓసి ముందుగానే నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. అలా కాకున్నా చికిత్స అనంతరం దరఖాస్తు చేసుకుంటే సిఎంఎఆర్‌ఎఫ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యేని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కార్యకర్తల సంక్షేమానికి జగన్ ప్రాధాన్యత



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చినట్టే రానున్న కాలంలో కార్యకర్తల సంక్షేమానికి,రక్షణకు పెద్దపీట వేసి పార్టీ పటిష్టతకు జగన్ మోహన్ రెడ్డి కృషిచేస్తారని కోదండ రెడ్డి స్పష్టం చేశారు శనివారం దండి కుప్పం, కొలమడుగు, గుంజార్లపల్లి పంచాయతీలకు కమిటీల ఏర్పాటుకు సమావేశమయ్యారు. పంచాయతీల్లో కమిటీ మేంబర్లు కీలకమని జిల్లా ఉపాధ్యక్షుడు అన్నారు. ఈ పంచాయతీ కమిటీ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామస్థాయి పార్టీ బలోపేతానికి గ్రామ పంచాయతీ పార్టీ కమిటీల నియామకాన్ని చేపడుతు పార్టీకి కష్టపడే వారికి అధిష్టానం ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని మాజీ రెస్కో చైర్మన్ చక్రపాణి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పార్టీ సమావేశాలు ఏర్పాటు ఒక పంచాయతీకి 15 మందితో పంచాయితీ కమిటీలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ డైరెక్టర్ కృష్ణమూర్తి కో కన్వీనర్లు నాదమని, నడింపల్లి చలపతి నగేష్ మంజు, అమర రామచంద్ర, ఆనంద రెడ్డి, సోమరామిరెడ్డి, కోదండరెడ్డి నాయకులు ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం దండి కుప్పం కమిటీ అధ్యక్షుడిగ జె రామచంద్ర రెడ్డి, కొలమడుగు పంచాయతీకి సంబంధించి అధ్యక్షుడుగా శ్రీరాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా మునిరత్నంలను ఎన్నుకున్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ముందస్తు దీపావళి

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లిపూడి గ్రామ పంచాయతీ వెంకటరెడ్డి పల్లెపాలెం అంగన్వాడీ కేంద్రంలో శనివారం ముందస్తు దీపావళి పండుగ వేడుకలను నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రం వద్ద రంగు రంగుల ముగ్గులతో అలంకరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ చెన్నమ్మ, ఆయా సుదమ్మ, పిల్లలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కమిషనర్ రాకతో మారిన కుప్పం

(మొదటిపేజీ తరువాయి)



అందరి నోట శభాష్ కనిపించుకుంటున్నారు. కమిషనర్ శ్రీనివాసరావు రావడంతో అప్పటివరకు అస్తవ్యస్తంగా ఉన్న పారిశుద్ధ్యరంగంలో ప్రత్యేక మార్పులు తీసుకువచ్చారు. కార్మికులను రెట్టింపు చేసి ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉదయాన్నే ఆరు గంటలకు కార్మికులు ఇంటి కడప వద్దకు వచ్చి చెత్తను తీసుకెళ్తున్నారు. దీంతో కుప్పం రోడ్డులన్ని చెత్త మాయమై అద్దంలా తయారవుతున్నాయి.

**కుప్పంలో వెలుగులు....** కుప్పం పట్టణం మొత్తం విద్యుత్ దీపాలు మోహరించడంతో రాత్రిపూట సైతం పట్టణం దగదగా మెరిసిపోతుంది. కుప్పం ముఖ ద్వారం ప్రధాన కూడలలో రంగురంగుల విద్యుత్ దీపాలు వేయడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. రెండో దశలో భాగంగా కుప్పం పట్టణం నుంచి అమరావతి కాలనీ వరకు, కమత మూరు నుండి కత్తిమానిపల్లె వరకు, కంగుంది వరకు, బీసీఎన్ నుండి పున్నమి హోటల్ వరకు కుప్పం నాలుగు దిక్కుల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే అమరావతి కాలనీ, మోడల్ కాలనీలలో ప్రతి ఇంటికి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దారు. ప్రధాని కూడలిలో ముఖ ద్వారాలలో ఏర్పాటు చేసిన బటర్‌ఫ్లై లైట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



**మౌలిక వసతులలో కుప్పం టాప్...** మౌలిక వసతులైన తాగునీరు, రోడ్డులు, విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్యం పనులు చేపట్టడంలో కుప్పం మున్సిపాలిటీ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచింది. కమిషనర్ శ్రీనివాస రావు ఉదయం నాలుగు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ తాగునీటి సమస్య, విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్యం వంటి ఫిర్యాదులు రాకుం డా తానే స్వయంగా పర్యవేక్షిస్తూ మౌలిక వసతులు కల్పిస్తున్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో 24 వేల కుటుంబాలకు గాను 7 ట్రాక్టర్లు, 20ఇ-ఆటో లు, 1-కాంప్యాక్టర్‌తో రాత్రి పూట 30 మంది, పగటీ పూట సుమారు 100 మంది పారిశుద్ధ్య కార్మికులతో ప్రతి రోజు పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. దీంతో రోజు రోజుకు కుప్పం అభివృద్ధి రెట్టింపు అవుతోంది.

**కుప్పం కమీషనర్‌కు పట్టం...** కుప్పం అభివృద్ధిని పరుగులు పెట్టడంలో ప్రధాన పాత్రధారి అయిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర 2025లో భాగంగా రాష్ట్ర స్థాయి అవార్డు కుప్పం మున్సిపాలిటీ గుర్తింపును అందుకుంది. ఇందుకుగాను విజయవాడలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు సీఎం చేతులు మీదుగా ప్రత్యేక ప్రశంసా పత్రం అందించి అభినందించారు. ముఖ్యమంత్రితో సైతం శభాష్ అనిపించుకొని ముందుకు సాగుతున్నారు.

### సీఎంకు ధన్యవాదాలు...

కుప్పం కమిషనర్‌గా తనను నియమించి కుప్పం అభివృద్ధిలో భాగస్వామిని చేసినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కమిషనర్ శ్రీనివాసరావు చెప్పారు. కుప్పం పట్టణంలోని ఈ సమస్య ఉందని.. నిధులు కావాలని సీఎం దగ్గరికి వెళ్లినా ఇట్టే పరిష్కరిస్తూ ఎంతో సహకరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ పిడి వికాస్ మరమ్మత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, తెలుగుదేశంపార్టీ నాయకులు సహకారంతో త్వరలో కుప్పాని స్వర్ణ కుప్పంగా తీర్చి దిద్దనున్నట్లు కమిషనర్ శ్రీనివాస రావు ప్రకటించారు.



**స్వర్ణకుప్పమే లక్ష్యం: కమిషనర్ శ్రీనివాసరావు...** స్వర్ణ కుప్పం- స్వేచ్ఛ కుప్పమే లక్ష్యమని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని తనను కుప్పం మున్సిపల్ కమిషనర్‌గా నియమించారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి నిత్యం శ్రమిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే సుజల స్రవంతి ద్వారా శుద్ధ జలాలు కుప్పం పట్టణానికి ఐదు రూపాయలకే అందిస్తున్నట్లు చెప్పారు. ఉన్న కార్మికులను రెట్టింపు చేసి మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ పారిశుద్ధి సమస్య తలెత్తకుండా చేస్తున్నామన్నారు. ఇంటి వద్దకే వెళ్లి చెత్త సేకరించడం ఓ సంచలనమైందన్నారు. అమరావతి కాలనీ, మోడల్ కాలనీలలో ఇంటింటికి నీటి కొళాయిలు వేసి దాహర్తి తీర్చామన్నారు. వెలుగులు లేని చోట వేల సంఖ్యలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి ఎక్కడ సమస్య తలెత్తకుండా చూస్తున్నామన్నారు. కుప్పం జనం సైతం మున్సిపాలిటీకి సహకరించి సకాలంలో టాక్స్‌లు చెల్లించాలని సూచించారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌లో ప్రజలు భాగస్వాములు కావాలి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పారిశుధ్యాన్ని పరిరక్షించాలని మండల విద్యాశాఖ అధికారిణి శైలజా పేర్కొన్నారు.



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని అధికారులు శనివారం ఓజిలిలో అట్టహాసంగా నిర్వహించారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు, డ్వాక్రా సంఘాల మహిళలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థులతో కలిసి ర్యాలీ జరిపారు. మండల విద్యాశాఖ అధికారిణి శైలజా మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేద్దామని ఆంధ్ర ప్రదేశను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ సి.అమృతవాణి, వ్యాయామ ఉపాధ్యాయులు హరిబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, టైపిస్ట్ రవీంద్రబాబు, జూనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కస్తూరయ్య, వినయ్‌కుమార్, పలు శాఖల అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ధన్వంతరి జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ధన్వంతరి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, అకడమిక్ డీన్ రజనీకాంత్ శుక్లా, స్విమ్స్ కార్డియాలజీ విభాగం ప్రొఫెసర్ వి.వనజాక్షమ్మ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ధన్వంతరి భగవంతుడు ఒక దివ్య వైద్యుడిగా ప్రసిద్ధి చెందారని, ఆయనను విష్ణువు అవతారంగా భావిస్తారని, ఆయుర్వేదం, పురాతన వైద్యశాస్త్రాన్ని మనకు అందించినవారిగా భావిస్తారు. అందువల్ల ఆయనను ఆయుర్వేద పితామహుడుగా కృతజ్ఞతతో గౌరవిస్తారన్నారు. యూనివర్సిటీహెల్త్‌సెంటర్ ఆధ్వర్యంలో తయారు ఆయుర్వేదంలో ఆరోగ్యకరమైన జీవనశైలికి సంబంధించిన పోస్టర్లను ప్రొ.రజనీకాంత్ శుక్ల, ప్రొ.సత్యనారాయణ, ప్రొ.జె.బలి చక్రవర్తి, ప్రొ.రాజేష్ మీనా, డా.బి.బాలదత్తాత్రేయ ఎస్ఎమ్ఓ, డా.పి.శ్వేత, డా.సి.చిరంజీవి, డా.తపన్‌కుమార్ గడై తో కలిసి విసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## భావితరాల ఆరోగ్యమే 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

### మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** భావితరాల ఆరోగ్యమే 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ అని భావి తరాల ఆరోగ్య ప్రదాతలుగా నిలుస్తామని స్వచ్ఛరహితంగా రూపొందించేందుకు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా అన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛందర కార్యక్రమంలో భాగంగా శనివారం నాయుడుపేట పట్టణంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఏఎల్‌సిఎం హైస్కూల్ ఆటస్థల ఆవరణలో మొక్కలు నాటారు. కమిషనర్ షేక్ ఫజులుల్లా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చి దిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నాయుడుపేట మున్సిపాలిటీని స్వచ్ఛ నాయుడుపేట మున్సిపాలిటీగా రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలియజేశారు. పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని సూచించారు. నిత్యవసరాలలో భాగంగా ఎన్నో రకాలుగా కవర్లు వాడుతున్నామని వాటి ప్లేస్‌లో క్లాత్ బ్యాగులను వాడాలని దాని ద్వారా భావితరాల ఆరోగ్య ప్రదాతలుగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, పలు శాఖల అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పండుగ వాతావరణంలో సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం ముగింపు : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి 2.0 ద్వారా తీసుకువచ్చిన సంస్కారణలో భాగంగా వినియోగదారులకు కలిగే ప్రయోజనాలపై నెల రోజుల పాటు జిల్లాలో నిర్వహించిన సూపర్ జి ఎస్ టి-సూపర్ సేవింగ్స్ కార్యక్ర మం ముగింపు సభ అక్టోబర్ 19న నిర్వహిస్తామని కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్‌టి 2.0ల ద్వారా ధరలు చాలా తగ్గి వినియోగదారునికి ఊరట కలుగుతుందన్నారు. ధరల తగ్గింపు వివరాలపై ప్రజలకు అవగాహన కలిగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ముగింపు సందర్భంగా చిత్తూరులోని పివికెఎన్ కళాశాల సమీపంలోని జ్యోతిరావు పులే భవనంలో స్టేట్ కమర్షియల్ ట్యాక్స్ ఆధ్వ ర్యంలో పండుగ వాతావరణంలో వివిధ వాణిజ్యస్టాల్స్ ఏర్పాటు, సాంస్కృ తిక కార్యక్రమాల నిర్వహణ ఉంటుందన్నారు. అధికారులు వివిధ వర్తక వ్యాపారులతో సమన్వయంచేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్, చిత్తూరు ఆర్డిఓలు కార్యక్రమ పూర్తి పర్యవేక్షణ చేయాలని, డిఆర్డిఏ డిపిఎం, చిత్తూరు తహశీల్దార్, కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్లు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, జిల్లా ఉద్యానఅధికారి ఫ్రూట్‌స్టాల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డయాస్ ఏర్పాటు చిత్తూరు అర్బన్ తహశీల్దార్, పారిశుద్ధ్య నిర్వహణ చిత్తూరు మున్సిపల్‌కమిషనర్, నిరంతరాయ విద్యుత్, ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని ఏపిఎస్ పిడిసిఎల్ ఎస్ఈని, సాంస్కృతిక కార్యక్రమ ఏర్పాటు జిల్లా టూరిజంఅధికారి చూసుకోవాలన్నారు. డిఆర్డిఏ, మెప్మా పిడిలు కార్యక్రమ నిర్వహణపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు.

## రెండు నాటు తుపాకులు స్వాధీనం ఒక అరెస్టు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ఆటవిశాఖ అధికారి వారి రహస్య సమాచారం మేరకు వెదురు కుప్పం మండలం షికారి కాలనీకి చెందిన శ్రీరామ్ తండ్రి పేరు మెహన్ అనే అతను కార్వేటినగరం మండలం దాసునెత్తం గ్రామ సమీపంలో నాటు తుపాకులతో అడవి జంతువులను వేటాడి కాల్చి చంపి ఆ మాంసాన్ని విక్రయిస్తుండగా, సమాచారం అందడంతో, కార్వేటినగరం అటవీశాఖ అధికారులు నాటు తుపాకులతో పాటు మాంసాన్ని, ద్విచక్ర వాహనాన్ని పట్టుకుని సీజ్ చేసి అతనిని జైలుకు పంపారు. ఈ దాడులలో అటవీ శాఖ అధికారి వెంకటసుబ్బయ్య, డిఆర్ఓ ఆనందరెడ్డి, ఎఫ్ఎస్ఓ లోకేష్, బీటు అధికారులు దొరస్వామి, వినోదకుమార్, సతీష్‌బాబు, పద్మనాభం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# రెడ్ బుక్ ఆగడాలను డిజిటల్ బుక్ ద్వారా నమోదు చేద్దాం

**(మొదటిపేజీ తరువాయి)**



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గ్రామ స్థాయి, వార్డు, మండల కమిటీలు నియామకాలను ఎలా చేయాలనేది ఏవి ద్వారా వైయస్సార్సీపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్రభాస్కర్ రెడ్డి వివరించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాం చట్టా వ్యతిరేక కార్యక్రమాలపై ఉద్యమం ఉధృతం చేసేందుకు గ్రామ స్థాయి, వార్డు, మండల కమిటీలు నియామకాలను త్వరిత గతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు అనుబంధ సంఘాలు అధ్యక్షులు చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ కేసులు అరెస్టుపై పోరాటం సాధించేందుకు జగనన్న సైన్యం సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. కూటమి అక్రమాలను అడ్డుకుంటూ నకిలీ మద్యంపై ఉద్యమిస్తామన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సమిష్టిగా పోరాటం చేస్తూ కార్యకర్తలకు అడుగడుగున అండగా నిలుస్తామన్నారు. కక్ష సాధింపు చర్యలకు భయపడేది లేదని నిరంకుశ పాలనకు మంగళంపాడే వరకు విశ్రమించమన్నారు. ప్రజలకు సంక్షేమ అందించడమే అజెండాగా జగనన్న పాలన సాగిందని భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి స్పష్టమైన కార్యా చరణతో ముందుకెళ్తుందన్నారు. వైయస్సార్ పార్టీ కార్యకర్తలకు పెద్దపీట వేస్తూ వారి పాత్ర ప్రత్యక్షంగా ఉంటుందన్నారు. జగనన్న చేసే యజ్ఞంలో మనం క్రియాశీలక పాత్రదారులం కావాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని దోచుకుంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లో మీడియా, సోషల్ మీడియా చేస్తున్న ఈ గ్లోబల్ ప్రచారంను తిప్పి కొట్టాల న్నారు. రాబోయే జగనన్న ప్రభుత్వంలో కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యమని జగనన్న మాటగా గ్రామ స్థాయిలో తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, బత్రి సుదర్శన్ రెడ్డి, జడ్పీటీసీ సంధ్యరాణి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండలం ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షుడు



కూనాటి రమణయ్యయాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, రేణిగుంట మండల అధ్యక్షుడు గంగారి రమేష్, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, కోవి చంద్రయ్యనాయుడు, రేణిగుంట సర్పంచ్ నగేష్, రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, రసూల్, బాలాజీ ప్రసాద్ రెడ్డి, మున్నారాయల్, యువజన విభాగం అధ్యకడు సురేష్, గోర, ఉత్తరాజి శరవణ కుమార్, ఉదయ్ కుమార్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, డిల్లీ బాబు, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, ఖదీర్, ఎంపీటీసీ షబ్బీర్, అస్సన్, నాగరాజు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మునికృష్ణ రెడ్డి, పెరుమాళ్ చౌదరి,డాక్టర్ వింగ్ప్రెసిడెంట్ శంకర్, ఎస్సీసెల్ ప్రెసిడెంట్ కృష్ణయ్య, చింత రాజేంద్ర, ఫజల్, నారాయణ, శివకుమార్యాదవ్, గఫూర్, ముద్దుమూడి రవి, ట్రైలర్స్ శ్రీను, సర్పంచ్ శివ, వయ్యాల మనోహర్ రెడ్డి, పులి రామచంద్ర, అస్లాం, సుమాతమ్మ సునీతసింగ్, సాగిర, షర్మిల ఠాగూర్, బిందు, మంచు సురేఖ, పర్వీన్, భారతమ్మ, దేవిక, మునిలక్ష్మి, మునిశేఖర్ రెడ్డి, రంగయ్య, జీవీకే రెడ్డి, జైకృష్ణారెడ్డి, అప్పిని సుధాకర్ పాల్గొన్నారు.

# జాయింట్ కలెక్టర్‌ను కలసిన డిప్యూటీ మేయర్



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి జాయింట్ కలెక్టర్‌గా నియమితులైన తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్యను తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, లావణ్య లామినేషన్స్ అధినేత శంకర్‌నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె జాయింట్ కలెక్టర్‌గా నియమితులు కావడం పట్ల వారిద్దరూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సత్కరించి మెమంటోను అందజేశారు.

# గ్రామస్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేయాలి

### మండల కేంద్రాలలో పార్టీ కార్యాలయాలను ప్రారంభించాలి

### జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి జనసేనపార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని రాష్ట్రహస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ నాయకులకు పిలుపునిచ్చారు. శనివారం తిరుపతిలోని జనసేనపార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలోని ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్ర ఉపముఖ్య మంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు రానున్న రోజుల్లో అన్ని మండల కేంద్రాలయాల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంభించి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా అప్పటికప్పుడే చొరవ చూపాలని, మనకు కార్యకర్తలు మరింత చేరువ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో తగుప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నామినేటెడ్ పదవులలో వారికి అవకాశం దక్కుతుందన్నారు. సత్యవేడు పల్లి కొండేశ్వర స్వామి దేవాలయ పాలకమండలి సభ్యులుగా నియమితులైన హేమంత్ కుమార్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. భక్తులకు అంకితభావంతో సేవలందించేలా దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో ఆకేపాటి సుభాషిణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేసిన పోలీసులు

### సుమారు 125 గ్రాముల బంగారు ఆభరణాలు రికవరి చేసిన పోలీసులు

### పోలీస్ సిబ్బందికి క్యాష్ రివార్డులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** తమిళనాడులో 30కి పైగా కేసులు ఉన్న అంతరాష్ట్ర దొంగను



పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు కుప్పం సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ బి.పార్థసారథి వారి పర్యవేక్షణలో, కుప్పం రూరల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ యాదవ్ ఆధ్వర్యంలో రామకుప్పం ఎస్సై వెంకటమోహన్, రాళ్ల బద్గురు ఎస్సై నరేష్, గుడుపల్లి ఎస్సై శ్రీనివాసులు ఇతర సిబ్బందితో బృందాలుగా ఏర్పడి శుక్రవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటలకు చేసిన దాడులలో రామకుప్పం మండలం, విజులాపురం గ్రామ సమీపంలో ఉన్న సంతమిట్ట జంక్షన్ వద్ద అరెస్టు చేసి దొంగ దగ్గర సొత్తున రికవరీ చేసినట్లు తెలిపారు. ఇతరని విచారించే క్రమంలో ఇతను వీ.కోట మండలంలో కూడా ఒక ఇంటిలో దొంగతనం చేసినట్లు ఇప్పటికే తమిళనాడులో ఇతని మీద 30కేసులు కూడా ఉన్నట్లు తెలిసినదిని తెలిపారు. రామకుప్పం, వీ.కోట మండలాల్లో దొంగతనాలు చేసి రెండు కేసులు నమోదు కావడంతో పోలీసులు దొంగను పట్టుకుని,కారుతో పాటు సుమారు 125గ్రాముల బంగారు



ఆభరణాలు రికవరి చేశామన్నారు. తమిళనాడు రాష్ట్రం, ఆంబూరు తాలూకా,సమీపంలోని ఉదఎందిరం గ్రామానికి చెందిన గోడ్విన్ మోహన్ రాజేంద్రన్ (32) ను అరెస్టు చేసిన కుప్పం రూరల్ పోలీసులు అదుపులో తీసుకున్నారు.అంతరాష్ట్ర దొంగనుపట్టుకున్న పోలీస్ అధికారులను అభినందించిన డీఎస్పీ పార్థసారథి, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ పోలీసులకు క్యాష్ రివార్డులు ఇచ్చారు.

**పోలీస్ సిబ్బందికి క్యాష్ రివార్డులు...** తమిళనాడులో 30కు పైగా చోరీలకు పాల్పడ్డ అంతర్రాష్ట్ర దొంగ గాడ్విన్ మోహన్ రాజేంద్రన్ను పట్టుకున్న కుప్పం రూరల్ పోలీస్ సిబ్బంది, క్రైమ్ పార్టీ పోలీసులకు డిఎస్పీ పార్థసారథి క్యాష్ రివార్డులు అందజేశారు. కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, రామకుప్పం, గుడిపల్లి, రాళ్లబూదుగురు ఎస్సైలు వెంకట మోహన్, శ్రీనివాసులు, నరేష్, పోలీస్ సిబ్బందిని అభినందిస్తూ క్యాష్ రివార్డులు అందజేశారు.

# చోరీ నేరస్తుల అరెస్ట్.. బంగారు నగలు, మోటార్ సైకిళ్లు స్వాధీనం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలోని బస్ స్టాండ్లు ప్రయాణికుల గుమికూడే ప్రాంతాలలో జరుగుతున్న బ్యాగు దొంగతనాలు, మోటార్ సైకిల్ చోరీలను అరికట్టడంలో భాగంగా, తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుపతి సిసిఎస్ అదనపు ఎస్పీ నాగభూషణం రావు పర్యవేక్షణలో, సిసిఎస్ డీఎస్పీ శ్యామ్ సుందరం నేతృత్వంలో, ఇన్స్పెక్టర్లు వి.చిన్నపెద్దయ్య, ఎన్.శివకుమార్ రెడ్డి, జి.ప్రకాష్ కుమార్, ఎస్ఐలు ప్రదీప్ కుమార్ రెడ్డి, సుబాన్‌నాయక్‌తో కూడిన బృందాలు పాతనేరస్తుల కదలికలపై నిఘాపెట్టి సమాచారం సేకరించాయి. దీని ఫలితంగా, శనివారం ఉదయం 8 గంటలకు తిరుపతి జయాశ్యామ్ రోడ్డులో నిందితులు చిత్తూరు జిల్లా, కుప్పం మండలం, లక్ష్మీపురం గ్రామంకు చెందిన ఎస్.జ్యోతి, వి.నందిని, ఎ.ప్రియాలను, తరువాత 9 గంటలకు నెహ్రూహైస్కూల్‌గ్రౌండ్ సమీపంలోని రోడ్డులో మోటార్‌సైకిల్ దొంగలు కొండరాజు రత్తయ్య, కొండరాజుపల్లి గ్రామం, సి.ఎస్.పురం మండలం, ప్రకాశం జిల్లా. కందన్‌సాయి, బండ్లవీధి,తిరుపతి టౌన్‌లను అరెస్టు చేశారు. వారి నుండి కింది 5చోరీ కేసులకు సంబంధించిన సొత్తులురికవరీ చేశారు. వీటి విలువ రూ.25 లక్షల. తిరుపతి క్రైమ్ పోలీసులు ఆదనపు ఎస్పీలు క్రైమ్ నాగభూషణరావు, శాంతి భద్రతలు రవిమనోహరచారి కేసు వివరాలను వెల్లడించారు. ఈకేసు ఛేదనలో విశేషప్రతిభ కనబరిచిన సిసిఎస్ ఇన్స్పెక్టర్లు చిన్న పెద్దయ్య, శివ కుమార్ రెడ్డి, ప్రకాష్ కుమార్ ఎస్ఐలు ప్రదీప్ కుమార్ రెడ్డి, సుబాన్ నాయక్, క్రైమ్‌పార్టీ సిబ్బంది ఏఎస్ఐలు మురళి, వెంకటేశ్వరరావు, హెడ్‌కానిస్టేబుల్ మునిరాజులు, విశ్వనాథం, రవిప్రకాశ్, వసంతకుమార్ పోలీసులుమోహన్, రమేష్, దాము,నాగరాజాశెట్టిలకు రివార్డులు అందజేస్తున్నట్టు ఎస్పీ తెలిపారు.

# గంగమ్మకు గురజాల జల హారతి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలతో ఎన్టీఆర్ జలాశయం సమృద్ధిగా నిండడంతో మంచినీటికి వ్యవసాయానికి ఇబ్బందులు లేకుండా ప్రజలు, రైతులు సంతోషంగా ఉండాలని గంగమ్మకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ జల హారతి ఇచ్చారు. శనివారం నగర శివారులో కల్వకుంట వద్దనున్న ఎన్టీఆర్ జలాశయంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ జలహారతి ఇచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఎన్టీఆర్ జలాశయం పూర్తిస్థాయిలో నిండింది. శనివారం ఎమ్మెల్యే జలాశయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గంగమ్మకు పసుపు, కుంకుమ, వస్త్రం, హారతి సమర్పించారు. గేట్లు ఎత్తి నీటిని వదిలారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, డీఈలు శ్రావణి, రమణ, నగర అధ్యక్షుడు నరేష్, తెలుగు మహిళా నగర అధ్యక్షులు నళిని, నాయకులు వెంకటేష్‌యాదవ్, వరలక్ష్మీ, రాణి, మోహన్ రాజ్, సబిత, ప్రతిభ, నీరజాక్షులు నాయుడు, ఉదయ్, నవీన్ పాల్గొన్నారు.





## మొక్కల పెంపకంతోనే స్వచ్ఛమైన గాలి : ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** మొక్కల పెంపకం ద్వారా స్వచ్ఛమైన గాలి అందుతుందని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం, పెంచడం అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. అక్టోబర్ నెల మూడవ శనివారం "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి ఆరోగ్యవంతమైన జీవనం అంశంపై ర్యాలీ, అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. బీవీ రెడ్డి కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. కాలుష్యాన్ని తగ్గించేలా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలతో దీపావళి పండుగను సంతోషంగా జరుపు కోవాలన్నారు. అనంతరం పీవీకేఎన్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్ఓ డా. లోకేష్ మొక్కలు నాటారు. అనంతరం చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్ లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్రయాణికులకు క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎక్కువగా ప్రజా రవాణా వ్యవస్థలను వినియోగించాలని, కాలుష్యకారకాలైన ప్లాస్టిక్ ను వినియోగించ వద్దని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 2వ డిపో మేనేజర్ రూపశ్రీ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కళాశాల అధ్యాపకులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ప్రాంతానికి చెందిన వైసీపీకి చెందిన 30 కుటుంబాల సభ్యులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కుప్పం మండల పార్టీ అధ్యక్షులు రాజ్ గోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కుప్పం మండలానికి సంబంధించిన టి.చదుమూరు పంచాయతీ, శింగారపురం 232 బూత్ కు చెందిన 35 కుటుం బాలు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్ సమక్షంలో వైసిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు. వీరికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి పట్ల, సంక్షేమ పాలన పట్ల ఆకర్షితు లై పార్టీలోకి వచ్చామని వారు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వం నకు మద్దతుగా అన్ని గ్రామాల్లో ఇతర పార్టీల నుంచి రావడానికి సిద్ధంగా వున్నారని, త్వరలోనే పార్టీ గ్రామ పర్యటనలు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాంబశివం, కడా సలహా సభ్యులు రామచంద్ర, పంచాయతీ పార్టీ అధ్యక్షులు చంద్ర, బూత్, యూనిట్, క్లస్టర్, ఇన్చార్జిలు ఆర్ముగం, ప్రకాష్, మోహన్, విభూషణ్, సంపత్, యువరాజ్, మహేంద్ర, శేఖర్, సంధ్య, మునసామి మొదలైన వారు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులుకు 30 వరకు గడువు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** 2028-27 విద్యా సంవత్సరానికి సంబంధించి సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు ఈనెల 30వ తేదీ వరకు చివరి గడువుని విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్ విశ్వనాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 4 నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు అర్హులన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష విధానం, నమూనా ప్రశ్నలు, మాక్ టెస్టులు, కోచింగ్ వంటి మరిన్ని వివరాలకు వరదరాజనగర్ లోని విశ్వం సైనిక్ నవోదయ పోటీ పరీక్షల కేంద్రాన్ని సంప్రదించాలని, లేదా 8688888802, 9399976999 నంబర్లును సంప్రదించవచ్చని తెలిపారు. సైనిక్, నవోదయ ప్రవేశ పరీక్షల శిక్షణలో విశ్వ విద్యార్థులు గత కొన్ని ఏళ్ల నుంచి అగ్రగామి సీట్లు సాధిస్తున్నారన్నారు.

## విద్యార్థులతో కలిసి పరిశ్రమల సందర్శన



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని పరమ సముద్రం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల విద్యార్థులు స్థానిక ఆహార పరిశ్రమను సందర్శించారు. ఇందులో భాగంగా పాలను నిల్వ చేసే పద్ధతుల గురించి విద్యార్థులకు ఒకేషనల్ ట్రైనర్ సాయి కుమారి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాంతిపురం లో ఉన్న స్థానిక హెరిటేజ్ పాల డైరిని సందర్శింపజేసి విద్యార్థులకు పరిశ్రమలలో తయారయ్యే ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం .విజయలక్ష్మి, వృత్తి విద్యా నిపుణురాలు సాయి కుమారి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు నారాయణ పాఠశాల విద్యార్థి



**కుప్పం, మేజర్‌న్యూస్:** జిల్లా స్థాయిలో చంద్రగిరిలో జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ హాకీ క్రీడలలో... కుప్పం పట్టణానికి చెందిన నారాయణ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ , వ్యాయమ ఉపాధ్యాయులు మురళి, విజయ్ తెలిపారు. ఇందులో 9 వ తరగతి చదువు తున్న తనీష్ చౌదరి, సుఫియాన్ విద్యార్థులు అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను నారాయణ పాఠశాల డీజీఎం కొండలరావు, చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల ఏజీఎం పణి కుమార్, ఆర్ ఐ ప్రసాద్, కో ఆర్డినేటర్ మునిరెడ్డి, క్రీడల ఆర్ డి విఘ్నేష్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఏజీఎం బాలకృష్ణ, ఏవో నరేష్, ఏడి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన 26 మందికి జరిమానా



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో మద్యంతాగి వాహనాలు నడిపిన 26 మందిపై కేసుల నమోదు చేయడంతో నాయుడుపేట సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి జరిమానాలు విధించినట్లు నాయుడుపేట పట్టణ సిఐ బాబి తెలిపారు. ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 26 మందికి రెండు లక్షల అరవై వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు. మరో సారి మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష పడుతుందన్నారు. వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిఐ సూచించారు.

## అట్టహాసంగా స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్' కార్యక్రమాన్ని శనివారం మండలంలోని నెలబల్లి పంచాయతీ నందు పంచాయతీ కార్యదర్శి జయకృష్ణ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఇకపై ప్రతి నెలా మూడవ శనివా రాన్ని స్వచ్ఛ దివస్‌గా జరుపుకోవాలన్నరు. స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తడలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర



**తడ, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తుంది. అందులో భాగంగా శనివారం " క్లీన్ ఏయిర్ - స్వచ్ఛమైన ఆరోగ్యం" అనే థీమ్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేశారు దీని గురించి మండల పరిషత్ కార్యాలయం నందు సిబ్బంది, ప్రజలకు వాహన కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలి కొరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించుట, విరివిగా మొక్కలు నాటడం సోలార్ విద్యుత్ వినియోగం వంటి పద్ధతులపై ఎంపీడీవో బి శేఖర్ నాయక్ మండల అధికారులకు అవగాహన కల్పించి వారిచే స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు అనంతరం బీసీ హాస్టల్ నందు పరిసరాలను పంచాయతీ సిబ్బంది శుభ్రం చేయడం జరిగినది. ఈ స్వచ్ఛంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం తడ మండలంలోని అన్ని సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## టపాసుల విక్రయదారులకు అనుమతులు తప్పనిసరి



**తడ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఉత్తర్వులు మేరకు నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు ఆదేశాల మేరకు సూళ్లూరుపేట సిఐ ఎం మురళీకృష్ణ సూచనలతో టపాసుల విక్రయ దారులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, టపాసులు విక్రయాలు నిర్దేశించిన ప్రదేశాల మాత్రమే అమ్మకాలు జరపాలని తడ ఎస్సై కే కొండప నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టపాసులు విక్రయదారులు తప్పనిసరిగా లైసెన్సులు ఉండాలని, నిర్దేశించిన ప్రాంతంలో మాత్రమే విక్రయాలు జరపాలని టపాసులు అంగళ్ళ దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు పరిమితకు మించి టపాసులు నిల్వ చేయకూడదని ప్రశాంత వాతావరణంలో దీపావళి వేడుకలు జరుపుకోవాలని తెలిపారు అదేవిధంగా పండగ సమయంలో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్న ఎడల వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు మత్తుకు బానిస కాకుండా ప్రతి ఒక్కరూ దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని కోరారు .దీపావళి సందర్భంగా మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్‌జిఎఫ్ వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు మంగళం విద్యార్థులు



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శనివారం వడమాలపేట ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్జీఎఫ్ వెయిట్ లిఫ్టింగ్ అండర్ 17మరియు 19 వారికి నిర్వహించిన ఎంపిక పోటీలలో మంగళం ట్రెండ్స్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కేశవులునాయుడు, వ్యాయామదర్శకులు సాంబశివరావు,సురేష్,రూపలత తెలియజేశారు.అండర్ 19 విభాగంలో జీవిత(9వ తరగతి),ప్రీతి (9వ తరగతి),శశి పాండు(10వ తరగతి), అభిషేక్ (9వ తరగతి),నవీను 9వ తరగతి అండర్ 17 విభాగంలో ప్రియా(9వ తరగతి),అభినయ (9వ తరగతి)రాష్ట్రస్థాయికి ఎంపికైనారు.వీరు 23వ తేదీ నుండి గుంటూరు జిల్లాల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.

## నైతిక విలువలు కలిగిన విద్యను బోధించండి

– డిప్యూటీ డీఈఓ ఇందిరా



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** విద్యా ర్థులకు నైతిక విలువలు కలిగిన విద్య బోధనలు ద్వారా విద్యార్థు లలో నైపుణ్యాన్ని చూడవచ్చని డిప్యూటీ డీఈవో ఇందిరా అన్నా రు. శనివారం పెనుమూరు లోని వనరుల కేంద్రంలో సి ఆర్ సి పరిధి లోని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు విద్యాబోధనలో నైపుణ్యాలను ప్రదర్శించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలన్నారు. అలాగే ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు నిర్వహించిన ఎఫ్ఏ వన్, ఎఫ్ఏ టు పరీక్ష ఫలితాల ప్రోగ్రెస్ ద్వారా వారికి మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఎస్ ఓ కోఆర్డినేటర్ శశిధర్, మండల విద్యాశాఖ అధికారులు రాజేంద్రన్, భాస్కర్ నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుతో విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఇండ్లపై కప్పుపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు వల్ల విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకోవచ్చని సత్యవేడు మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమ రావు చెప్పారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో తిరుపతి చెల్లటూ రు ఇంజనీరింగ్ ఆటోమిషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఈశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సోలార్ ప్యానల్స్ జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలపై అవ గాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా త్రివిక్రమరావు మాట్లా డుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల అనేక వస్తువుల ధరలు తగ్గాయన్నారు. ఇందులో భాగంగానే ఇండ్లపై ఏర్పాటు చేసుకునే సోలార్ ప్యానల్స్కు కూడా జీఎస్టీ తగ్గిందన్నారు. ఇండ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు తగ్గుతుందన్నారు. చెల్లాటూరు ఇంజనీరింగ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రవితేజ మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకంలో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఈ క్రమంలో ఒక కిలోవాట్ సామర్థ్యం ఉన్న సోలార్ ప్యానల్ ఏర్పాటుకు 30,000 సబ్సిడీ,రెండు కిలోవాట్లకు 60 వేలు, మూడు కిలో వాట్లకు 78 వేల రూపాయలు సబ్సిడీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి,టిడిపి నాయకులు శివ కుమార్ నాయుడు,జదేరిబాబు,ధనశేఖర్,చెల్లాటూరు ఇంజనీరింగ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరిప్రియ సోలార్ సాంకేతిక నిపుణులు భార్గవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం మాత్రమే సెలవు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సోమవారం మాత్రమే దీపావళి పర్వదినానికి సంబంధించి ప్రభుత్వ సెలవు ప్రకటించిందని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నోములు ఉన్న ఉపాధ్యాయులు స్థానిక అధికారుల అనుమతితో లోకల్ హాలీడేకి అనుమతి పొందచ్చని తెలిపారు.

## చైతన్య భారతిలో ఘనంగా స్వచ్ఛఆంధ్ర

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** చైతన్య భారతి పాఠశాలలో శనివారం స్వచ్ఛంధ్రా- స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థుల చేత స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కే జనార్ధనరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శివయ్య సేవలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ వాసు విచ్చేయడం జరిగింది. వారికి శ్రీకాళహస్తి జడ్పిటిసి వెంకట సుబ్బారెడ్డి. తొట్టంబేడు వైయస్సార్ పార్టీ నేత మునిరత్నం శివయ్య దర్శనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఎంఎంసి వైస్ చైర్మన్‌కు పరామర్శ



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తల్వాయిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షులు కిలారి గోపిని మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించారు.గత కొద్ది రోజుల నుండి కాలు నొప్పితో బాధపడుతూ ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య శనివారం వారి నివాసం వద్దకు చేరుకొని ఆయనను పరామర్శించారు. అనంతరం వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి అయన వెంట స్థానిక మాజీ సర్పంచ్ గంగాబత్తిన శ్రీనివాసులు,సన్నారెడ్డి వేణురెడ్డి ఉన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ( ప్రతి నెల 3వ శనివారం) భాగంగా పారిశుధ్య కార్మికులతో కలిసి పరిసరాలను శుభ్రపరిచి, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగింది. పై కార్యక్రమంలో గౌరవ డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణ మునిసిపాలిటీ కమిషనర్ భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో పచ్చదనం పెంపొందించడం కొరకు చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని తెలిపారు. ప్రతి ఒక్కరు సెట్టు నాటి పచ్చదనం పెంపొందించాలని కోరారు. శ్రీకాళహస్తి పట్టణం డిగ్రీ కళాశాల మైదానంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుర్రప్ప శెట్టి, డీవీ నారాయణ, కిట్టు, ఆర్ముగం, సాజిద్, సతీష్, రమణయ్య, పురపాలక సంఘం అధికారులు పాల్గొన్నారు.

## చదలవాడలో 2కె25 ఫ్రెషర్స్ డే వేడుకలు

**- ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్ సాధ్యం - చదలవాడ రమణమ్మ ట్రస్టీ మెంబర్ వరుణ్ సాయి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థి దశ నుంచి అంకితభావంతో ఉన్నత చదువులు అభ్యసించి భవిష్యత్తులో తాము సాధించాల్సిన లక్ష్యాలు సాధ్యమవుతాయని, ఆ దశగా ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చదలవాడ రమణమ్మ కళాశాల ట్రస్టీ మెంబర్ వరుణ్ సాయి పిలుపునిచ్చారు. రేణిగుంట రోడ్డు లోని చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో జెనెసిస్ 2కె25 పేరిట ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కళాశాల ట్రస్టీ మెంబర్స్ చదలవాడ కవిత, కుమారి సాహితి,వరుణ్ సాయి, రంగనాథం, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్ పటేల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్టీ మెంబర్ వరుణ్ సాయి మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమని, విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి, లక్ష్య సాధనతో ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ భాస్కర్ పటేల్ మాట్లాడుతూ చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నిష్ణాతులైన అధ్యాపకులు బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ సంజీవ రాయుడు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, జూనియర్, సీనియర్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా డైరీ టెక్నాలజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

**ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**
**విద్యార్థుల ప్రతిభ అభినందనీయం : విసి జేవి రమణ**



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయంలోని డైరీ టెక్నాలజీ కళాశాలలో శనివారం రాత్రి నిర్వహించిన దీక్షారంభం అట్టహాసంగా జరిగింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన దీక్షారంభం కార్యక్రమంలో భాగంగా 15 రోజుల పాటు నూతన విద్యార్థులను డైరీ టెక్నాలజీపై క్షేత్రస్థాయిలో వివిధ కార్యక్రమాలను చేపట్టారు. దీంతో పాటు బీటెక్ (డైరీ టెక్నాలజీ) 43వ బ్యాచ్ ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ జేవీ రమణ, ప్రత్యేక అతిథిగా డైరీ సైన్స్ డీన్ డాక్టర్ నాగేశ్వరరావు, అధ్యక్షుడు డాక్టర్ వైకుంఠరావు. అసోసియేట్ డీన డాక్టర్ గంగరాజులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ దీక్షారంభం కార్యక్రమం ద్వారా విద్యార్థులు కళాశాల నియమాలు, పాఠ్య కార్యక్రమం, వ్యక్తిత్వ వికాసం, విద్యా అవకాశాలపై అవగాహన పొందారని, నూతన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారి ప్రతిభను కనపరిచినందుకు ఆయన అభినందించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

ఎస్వీ వెటర్నరీ ఆడిటోరియంలో నిర్వహించిన దీక్షారంభం కార్యక్రమం అనంతరం నిర్వహించిన ఫ్రెషె కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సైన్స్ డీన్ డాక్టర్ ఆర్వి. సురేష్ కుమార్, డాక్టర్ శోభారాణి, కళాశాల అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ ఆపాలి : కూటమి ప్రభుత్వానికి యువజన, విద్యార్థి సంఘాల హెచ్చరిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ ఆపాలని, ప్రభుత్వ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని యువజన, విద్యార్థి సంఘాలు హెచ్చరించారు. శనివారం వైఎస్సార్సీపీ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో బైరాగి పట్టెడ గంధమనేని



శివయ్య భవన్లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి, యువజన సంఘాల నేతలు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు కాసులకు కక్కుర్తి పడి, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నాడని విమర్శించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం తెచ్చిన 17 మెడికల్ కళాశాలలో 7 కళాశాలలు నిర్మాణం పూర్తి చేసుకొని, 5 కళాశాలలో అడ్మిషన్లు కూడా పూర్తయ్యి, మిగిలిన కళాశాలల నిర్మాణాలు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమకూరే వేసులుబాటు ఉన్నా, చంద్రబాబు ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకోవడం దారుణం అన్నారు. 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చిన నాయకుడు ఒక్కడు లేదని, అది కేవలం వైఎస్ జగన్ కు మాత్రమే సాధ్యమైందన్నారు. ఐదు మెడికల్ కళాశాలను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశారని, మిగిలిన 12 కళాశాలల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు రామకృష్ణ, ప్రవీణ్. వైఎస్సార్సీపీ యువజన విభాగం నాయకులు జ్ఞానేంద్ర, నరేష్, వైయస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు చెంగల్ రెడ్డి, వినోద్, యశ్వంత్, ఏఐవైఎఫ్ నాయకులు రామకృష్ణ, విక్రమ్, నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుందర్ రాజు, జై భారత్ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు భార్గవ్, పలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గూగుల్ సెంటర్ పేద విద్యార్థులకు గొప్ప వరం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఒకప్పుడు హైదరాబాద్ నగరంలో హైటెక్ సిటీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్థాపించి పేద విద్యార్థులకు విదేశాలకు పోకుండా మనదేశంలో మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్రహ్మాండంగా ఉద్యోగాలు ఐటి రంగాల్లో కల్పించారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా తన తనయుడు ఐటి శాఖామంత్రి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రోత్సాహంతో ప్రొద్దలంతో ఈరోజు విశాఖపట్టణంలో అతిపెద్ద గూగుల్ సెంటర్ ను ఏర్పాటు చేయుటకు ఢిల్లీలో గూగుల్ యాజమాన్యంతో మాట్లాడి గూగుల్ సెంటర్ పెట్టుటకు సన్నాహాలు చేయడం జరిగింది. దీని ఫలితంగా 1,33 వేల ఉద్యోగాలు పేద విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు రానున్నట్లు తెలియపరచడం జరిగింది, తండ్రి హైటెక్ సిటీ తెస్తే తనయుడు లోకేష్ గూగుల్ సెంటర్‌ను తెచ్చారు. పేద విద్యార్థులందరూ లోకేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో యువత భవిష్యత్తుకు మంచి బాట వేసేది తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి అని కొనియాడారు.



## బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్‌గా డాక్టర్ కోడిగంటి శ్రీధర్



**తిరుపతి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టుగా తిరుపతికి చెందిన ప్రముఖ వైద్యులు, శ్రీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కొడిగంటి శ్రీధర్ ను బిజెపి రాష్ట్ర పార్టీ అధిష్టానం నియమించారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ డాక్టర్ శ్రీధర్ పేరును తిరుపతి జిల్లా నుండి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన రాష్ట్ర మీడియా నిపుణుల మండలి సభ్యులు డాక్టర్ కోడి గంటి శ్రీధర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ పదవిని ప్రకటించడం పట్ల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, పార్టీ జాతీయ, రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక తిరుపతి నగరం నుంచి తనను ఎంపిక చేసుకోవడం శుభపరిణామంగా భావిస్తూ దేవదేవుడి ఆశీర్వచనం వల్లే తనకు ఈ పదవి వరించినట్లు భావిస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఆధ్యాత్మిక నగర అభివృద్ధికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా తన గొంతుకను ఎల్లప్పుడు వినిపిస్తానని, జిల్లా ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యకు పరిష్కార మార్గాన్ని కనుగొనే ప్రయత్నం చేస్తుంటానని పేర్కొన్నారు.

## టిటిడి ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానం అందజేయండి



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** టిటిడి ఉద్యోగులకు ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం బ్రహ్మోత్సవ బహుమానాన్ని అందించాలని టిటిడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనిల్ కుమార్ సింఘాల్ కు టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ శనివారం ఒక ప్రకటనలో భాగంగా విజ్ఞప్తి చేశారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు–2025 అత్యంత ఘనంగా,అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈవో గా మీరు ఇచ్చిన ఆదేశాల మేరకు టీటీడీలోని ఉన్నతాధికారుల నుండి కిందిస్థాయి ఉద్యోగి వరకు పగలు రాత్రి తేడా లేకుండా నిరంతరం శ్రమించి భక్తులకు బ్రహ్మోత్సవాలు జరిగిన తొమ్మిది రోజులు పాటు అన్నపానీయాలు అందజేశారన్నారు. నాలుగు మాడవీధుల్లో నిరీక్షించే భక్తులకు నిరంతరం ఆహారం పాలు మజ్జిగ నీరు సరఫరా చేస్తూ భక్తులకు మెరుగైన సేవలందించడంలో ఉద్యోగస్తులందరూ సఫలీకృతులు అయ్యారన్నారు.

## తప్పిపోయిన బాలుడు అప్పగింత



**తిరుమల క్రైమ్ మేజర్‌న్యూస్ :** తిరుమలలో తప్పిపోయిన బాలుడును వారి కుటుంబ సభ్యులకు టూ టౌన్ పోలీసులు అప్పజెప్పారు. పోలీసుల వివరాల మేరకు హైదరాబాద్ మల్కాజ్గిరికి చెందిన చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి అఖిలేశ్వర్ రెడ్డి కళాశాలకు వెళ్లకపోవడంతో కళాశాల నిర్వాహకులు తండ్రికి ఎక్కడ ఫిర్యాదు చేసి మందలిస్తారోనన్న భయంతో తిరుమలకు పారిపోయాడు. తిరుమల పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న అతనిని గుర్తించి పోలీసులు సురక్షితంగా తమ ఆధీనం లోకి తీసుకున్నారు. ఈ మేరకు శనివారం విద్యార్థి మామ సమాచారం అందించి తిరుమలకు పిలిచి వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి సురక్షితంగా అప్పచెప్పారని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ విషయంలో చురుకుగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

## వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి పవిత్ర సమర్పణ





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రెండో రోజైన శనివారం పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్ర నామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణమండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. అనంతరం మధ్యాహ్నం 12 నుండి 1 గంట వరకు ఆలయంలోని మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ రమేష్, ఆర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బంగారు తిరుచ్చిపై శ్రీనివాసులు విహారం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాస మంగాపురంలో వెలసిన కళ్యాణ వెంకటేశ్వరస్వామి బంగారుతిరుచ్చి వాహనంపై శనివారం సాయంత్రం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రధానఅర్చకులు బాలాజీ రంగాచార్యులు వేకువ జామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం నిత్యకట్ల కైంకర్యాలు ఆగమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. 122 మంది దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొనగా కనుల పండుగగా శ్రీవారి కల్యాణాన్ని చేశారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆస్థాన మండపం తీసుకొచ్చి అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిష్టించారు. తిరుచ్చిపై శ్రీవారు ఉభయదేవేరులతో కలిసి మంగాపురం తిరువీధుల్లో విహరించారు. భక్తులు అనేక మంది స్వామివారిని దర్శించుకొని కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిటిడి అధికారులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.



తిరుచ్చి వాహనంపై ఊరేగుతున్నారు కళ్యాణ వెంకన్న

## బైకును ఢీకొన్న కారు... ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన శాంతిపురంలోని పాలారు వంతెన వద్ద జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని కెనమాకులపల్లికి చెందిన వెంకట్రామప్ప, సత్యప్ప బైకుపై వచ్చి కొలిమి దుకాణంలో వస్తువులు కొనుగోలు చేశారు. అక్కడినుండి తిరుగుప్రయాణమైన వారిని రాజుపేట రోడ్డు వైపు నుండి వచ్చిన కారు ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన వడ్డెర వెంకటరామప్ప (57) అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలతో ఉన్న సత్యప్పను స్థానికులు 108 అంబులెన్సు ద్వారా కుప్పం పిఈఎస్ ఆసుపత్రికి తరలించారు. దీనిపై రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారులో మద్యం బాటిళ్లు గమనించిన మృతుడి బంధువులు మిత్రులు జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. పోలీసులు నచ్చజెప్పి వారి ఆందోళనను విరమింపచేశారు.





## కోటి సంతకాలతో కూటమిని నిలదీద్దాం

**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ సిగ్గుచేటు**
**పేద పిల్లలకు వైద్య విద్యను దూరం చేయడం దుర్మార్గం**
**స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైఎస్ఆర్సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ మురళీధర్**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకొస్తే నేడు కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ కుట్రలు చేస్తోందని, కోటి సంతకాల ఉద్యమంతో కూటమి సర్కారు కుతంత్రాలను ఎండగడదామని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైఎస్ఆర్సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ మురళీధర్ అన్నారు. ఆ పార్టీ చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని చిట్టమూరు ప్రాదేశిక నియోజకవర్గ పరిధిలోని ఆలేటిపాడు, చిట్టమూరు, రంగనాథపురం గ్రామాలలో ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా పార్టీ శ్రేణులతో శనివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పార్టీ నేతలు,శ్రేణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.ప్రతి ఒక్కరు కోటిసంతకాల దరఖాస్తులను పూర్తి చేసేందుకు ఆసక్తి చూపించారు. రచ్చబండ నిర్వహించి పలువురు మాట్లాడారు. కూటమి నేతలు ఇష్టానుసారంగా దోచుకోవడానికే ఆంధ్రప్రదేశ్‌లోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు పూనుకుంటున్నారన్నారు. ప్రభుత్వవైద్యానికి ప్రాధాన్యత ఇచ్చి ఐఏఎస్ అధికారులను ప్రభుత్వ ఆస్పత్రులకు ఇన్‌ఛార్జ్‌లుగా నియమించి కరోనా విపత్తును ధైర్యంగాఎదుర్కొని, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వాల బాధ్యతగా జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పనిచేసిందన్నారు. ప్రజల ఆరోగ్యం కాపాడటం ప్రభుత్వాల బాధ్యతని, మెరుగైన వైద్యం పొందటం ప్రజల ప్రాథమిక హక్కు అని గుర్తు చేసిన మేరుగ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేద,మద్య తరగతి కుటుంబాల్లో ఆరోగ్యం పాడైతే అప్పులపాలు కావల్సిందేనన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే చంద్రబాబు ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఆయా గ్రామాలకు విచ్చేసిన మేరుగ మురళీధర్‌ను గజమాలతో సత్కరించి, పూలవర్షం కురిపించి బాణాసంచా వేడుకల నడుమ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిట్ట మూరు జడ్పిటిసి చిప్పల వెంకటయ్య, మండలఉపాధ్యక్షులు బద్దిగ వెంకట రమణయ్య, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు సుధీర్ రెడ్డి, దేవారెడ్డి సుధాకర్ రెడ్డి, చిల్లకూరు కోదండరామిరెడ్డి, గొట్టికాటి రవీంద్రారెడ్డి, మనోహర్ రెడ్డి, హరినాథ్, పిట్టిప్రవీణ్, తేరువాయి మణి, శ్రీనివాసులు, చెంచయ్య, పుట్టబాబు, కస్తూరయ్య వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## ఘనంగా ముగిసిన యువతరంగ్

**జీవన వికాసానికి కళలే మూలం**
**రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ విజయభాస్కరరావు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మనిషి జీవన వికాసానికి కళలు మూలాధారంగా నిలుస్తాయని రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ విజయభాస్కరరావు అన్నారు. గత మూడు రోజులుగా ఎస్వీ యూనివర్సిటీ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చర్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన యువతరంగ్-2025 శనివారం ఘనంగా ముగిసింది. శ్రీనివాసా ఆడిటోరియంలో నిర్వహించిన ముగింపుకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ విజయభాస్కరరావు మాట్లాడుతూ యువతరంగ్ విద్యార్థుల్లో సాంస్కృతిక ఉత్తేజం నింపిందని తెలిపారు. చదువుతోపాటు క్రీడా సాంస్కృతిక అంశాల్లోనూ ప్రతిభను పెంచుకోవాలని కోరారు. కళల్లో మనసంస్కృతి సాంప్రదాయాలు నిక్షిప్తమై ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మాదాల భూపతినాయుడు మాట్లాడుతూ ఎన్నో గొప్ప చారిత్రక సాంస్కృతిక కార్యక్రమాలను యూనివర్సిటీ చేపట్టిందని గుర్తుచేశారు. దీని ద్వారా విద్యార్థులకు సంగీతం, నృత్యం, కళల పట్ల ఆసక్తిని పెంపొందించినట్టు అయిందని చెప్పారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు...** .తిరుపతిలోని శ్రీనివాస ఆడిటోరియం, అన్నమయ్య భవనం, సేనేట్ హాల్ వంటి కేంద్రాల్లో సాంస్కృతిక పోటీలు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారులు తమ అత్యద్భుత ప్రదర్శనలతో అద్యంతం ఆహుతులను ఆకట్టుకున్నారు. ప్రత్యేకించి మిమిక్రీ, స్కిట్, వన్ యాక్ట్‌ప్లే వంటి ప్రదర్శనలు ప్రేక్షకులను కట్టిపడేసాయి. ఫోక్ ఆర్కెస్ట్రాతో కళాకారులు గ్రామీణ జీవన సంస్కృతిని కళ్ళ ముందుపరిచారు. అనంతరం విజేతలకు అతిథులుచే బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ బీవీ మురళీధర్, కల్చర్ అఫైర్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, న్యాయ నిర్ణేతలు, అధ్యాపకులు, విద్యార్థు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

**సూళ్లూరుపేట నియోజకవర్గం :**
1.నాయుడుపేట

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

## ఎంజీఎం స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు

**– ఎంజీఎం డైరెక్టర్ గుడ్లూరు మయూర్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో దివాలి వేడుకలను విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో వచ్చి టపాసులు కాల్చి నాటక ప్రదర్శనలతో అలరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఎంజిఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ దీపావళి నీ చెడుపై మనిషి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని వెలుగుల కాంతులతో జరుపుకుంటారు అని భవిష్యత్ తరాలకి వారికి హిందూ సాంప్రదాయ మూలాలను మరిచిపోకుండా రేపటి తరాల వారికి తెలియ పరచాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఎంజిఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు, ఉపాధ్యయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈశ్వరయ్యకు ఘన నివాళులు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు గంగా బత్తిన రామకృష్ణ సోదరుడు గంగాబత్తిన ఈశ్వరయ్య (78) మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న అయన నెల్లూరు నారాయణ హాస్పిటల్ నందు చేర్పించారు. పరిస్థితి విషమించి శనివారం కన్నుమూశారు.ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య మృత దేహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.అయన వెంట స్థానిక మాజీ సర్పంచ్ గంగాబత్తిన శ్రీనివాసులు, సన్నారెడ్డి వేణురెడ్డి ఉన్నారు.



## వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు



**వెదురుకుప్పం మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పాలాభిషేకం చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహక్కులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు

## కత్తిరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బీరువా వితరణ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం కత్తిరపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న కత్తిరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో1983/84 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆ పాఠశాలకు బీరువాను శనివారం ప్రధానోపాధ్యాయులు చెంగల్ రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోహన్ భాస్కర్ కృష్ణమూర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు దీపావళి వేడుకలు



**కార్వేటినపురం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ దీపావళి హిందూ సంప్రదాయంలో అత్యంత వైభవంగా జరుపుకునే పండుగల్లో ఒకటి. ఈ పండుగను ఆశ్వయుజ మాసం అమావాస్య రోజున ఎంతో భక్తి, ఆనందంతో జరుపుకుంటారు. ఈ రోజు "అంధకారంపై వెలుగుజయం" అని భావించి, ఇంటి చుట్టూ వరుసగా దీపాలను వెలిగించి, చీకటిని తొలగిస్తూ, వెలుగుతో నిండిన ప్రపంచాన్ని సృష్టిస్తారు. అందుకే దీన్ని "వెలుగుల పండుగ" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకళాశాల డైరెక్టర్లూ జీ ధనంజయ రెడ్డి, ఎస్ వెంకటేష్ పురుషోత్తం, కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్, హైస్కూల్ లతా, అధ్యాపక బృందం పాల్గొన్నారు. విద్యార్థులు టపాకాయలు పేల్చి ఆనందాన్ని తెలియజేశారు.

## రోటరీ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన

**గూడూరు, మేజర్ న్యూస్:** రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ సహకారంతో క్యాన్సర్ అవగాహనా సదస్సు జరిగింది. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ విద్య, వైద్యం పైన ఎక్కువ కార్యక్రమాలు చేస్తుంటామని, అందులో భాగంగా క్యాన్సర్ అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ సాయి రూప మాట్లాడుతూ ఆహారం అలవాటు మార్పు చేసుకోవాలని, ఆరోగ్యం సరిగా లేనప్పుడు నిర్లక్ష్యం చెయ్యకుండా డాక్టర్ సలహా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ రాఘవ రెడ్డి, ఎల్లసిరి గోపాల్ రెడ్డి, రామ్ మోహన్ రావు, సనత్ రెడ్డి, నాగులు, బొమ్మిడి శ్రీనివాసులు, గిరిబాబు, డివి సుబ్రహ్మణ్యం, రాజ శేఖర్, నవీన్ జయ కుమార్, ప్రిన్సిపాల్ హనుమంత రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# టూరిజం స్పాట్ గా కైగల్ అభివృద్ధికి కృషి

**– దుముకురాళ్ళ జలపాతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అమర్**



**పలమనేరు మేజర్‌న్యూస్:** బైరెడ్డిపల్లి మండలంలోని కైగల్ జలాశయ ప్రాంతాన్ని టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. ఆ మేరకు బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు కలిసి శనివారం ఆయన కైగల్ దుముకురాళ్ళ జలపాతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జలాశయంలో ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని ఆయన పరిశీలించారు. జలాశయాన్ని సందర్శించేందుకు వచ్చిన ప్రజలతో ఆయన కొంతసేపు గడిపారు. అనంతరం స్థానిక రెవిన్యూ అధికారులతో కలిసి టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ఎంత మేర ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందనే అంశాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతాన్ని టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేటు లేదా పిపిపి ఈ విధానంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనుకుంటూన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిషోర్, గౌడ నాదీమ్ తో పాటు పలువురు నాయకులు తహసిల్దారు ప్రసన్నకుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జీవితమంతా నకిలీ మాటలే

**– తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నకిలీ మద్యం కేసులో అడ్డంగా దొరికిపోయి, ప్రమాణాల పేరుతో ప్రజలను బురిడీ కొట్టించడానికి ప్రయత్నిస్తున్న వైసిపి నాయకుల జీవితమంతా నకిలీ మాటలే అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. నకిలీ మద్యం జే బ్రాండ్స్ కేసులో అడ్డంగా బుక్ అయిన జగన్, జోగి, జనార్ధన్ జే గ్యాంగ్ లింక్ బయట పడిందని, నకిలీ మద్యం కేసులో నిందితులు జనార్ధనరావు, అతని సోదరుడు జగన్మోహన్ రావులు ఎవరో నాకు తెలియదు అని ఇన్నాళ్ళూ బుకాయించిన జోగి రమేష్ వారితో ఉన్న ఫోటోలతో అడ్డంగా దొరికిపోయాడని గుర్తు చేశారు. ఎదురు సందింటి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆఫ్రికా నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు ప్రమాదకర సారా విస్తరించారని, అటు ఆఫ్రికాలో తన సోదరులు అనిల్ రెడ్డి, సునీల్ రెడ్డి.. ఆంధ్రప్రదేశ్‌లో జోగి రమేష్‌లకు ఈ డేంజర్ లిక్కర్ తయారీ, అమ్మకం బాధ్యతలను జగన్ రెడ్డి అప్పగించడం నిజమే కదా అని ప్రశ్నించారు. ఐదేళ్ల జగన్ పాలనలో కొత్త పరిశ్రమలు రాక, ఉన్న వాటిని జే టాక్స్ కోసం బెదిరించి తరిమేశారు. దీంతో రాష్ట్రమంతా పారిశ్రామిక విధ్వంసం జరిగింది. ఆర్థిక రాజధానిగా వెలగాల్సిన విశాఖలో వైసిపి పాలనా కాలంలో గుబులు మొదలైంది. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కొలువయ్యాక ఒక్కో పరిశ్రమ ఏపీకి పరుగు పరుగున వస్తోందని, విశాఖకు ఏకంగా రూ.1.33 లక్షలు కోట్ల అతి పెద్ద పెట్టుబడితో గూగుల్ తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకుడు చిల్లకూరు మణి తదితరులు పాల్గొన్నారు.



# ధన్వంతరి జయంతి కార్యక్రమంలో కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** తిరుపతి పట్టణం గాంధీ భవనంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి సంజీవని స్వరం కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు సమాజంలో అత్యంత ముఖ్య పాత్ర పోషిస్తూలి అటు దేవుని సేవలో ప్రతి కుటుంబంలో శుభ కార్యములో వాళ్లు కీలకమని మనిషిని అందంగా తీర్చిదిద్దాలంటే వాళ్ళ వృత్తి చాలా ముఖ్యమనిలి, అటువంటి వారికి కార్పొరేట్ రంగాల నుండి తీవ్ర పోటీ నెలకొని ఉందని ఇది చాలా శోచనీయమని , దీనిపై ప్రభుత్వంతో చర్చించాలని తెలియజేశారు. నాయి బ్రాహ్మణ పూర్వీకులు ధన్వంతరి వైద్యం చేసేవారిని కాలక్రమంలో అది తగ్గిపోయిందని భారతీయ సంస్కృతిలో ఇవన్నీ చాలా ముఖ్యమైనవి కొనియాడారు. ఇప్పట్లో నాయి బ్రాహ్మణులు యొక్క గొప్పతనాన్ని సమాజానికి తెలియజేయాలని వారి యొక్క కులదైవం ధన్వంతరి జయంతిని ఘనంగా జరుపుకుంటున్న అందుకు చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. నాయీ బ్రాహ్మణ సంఘం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ , బిజెపి సంఘటన మంత్రి మధుకర్ జి, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, శ్రీశైలం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.




## వాకాడు లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి అశోక స్తంభం వరకు ఎంపీడీవో ఎం సాయి ప్రసాద్ అధ్యక్షతన స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులతో, ప్రజా ప్రతినిధులతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని, థీమ్ అయినటువంటి క్లీన్ ఎయిర్ పై అవగాహన పెంచుకొని అపరిశుభ్రత వాతావరణాన్ని నివారించాలని ప్రతి ఒక్కరు వ్యక్తిగత రవాణా వ్యవస్థ వైపు కాకుండా ప్రజా రవాణా వ్యవస్థ వినియోగించుకోవాలని తెలిపారు, అదేవిధంగా గృహ ఉపయోగ కోసం ఎక్కువ విద్యుత్ వాడకుండా సౌర శక్తిని వినియోగించాలని, ప్రతి ఒక్కరు కూడా వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారవేయకుండా నిర్ణీత ప్రదేశాల నందు మాత్రమే వేయాలని ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన చెత్త వాహనాలను వినియోగించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపు నందు సచివాలయ సిబ్బందితో స్వర్ణాంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాటు మండల తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, ఎంఈఓ నజీమ్ అలీ, పంచాయతీ రాజ్ ఏ ఈ కిరణ్ , ఏపీఓ విజయమ్మ, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రీల్స్ కోసం ప్రాణాలు పణంగా పెట్టొద్దు

**ప్రమాదకర ప్రాంతాల్లో ప్రాణాలకు తెగించే సాహసాలు సరికాదు**
**కన్నవారికి కడుపుకోత మిగల్చవద్దు...యువత ఆలోచించాలి**
**కళ్యాణరేవులో గల్లంతైన యునుస్ కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే**



**పలమనేరు మేజర్ న్యూస్** రీల్స్ కోసం యువత తమ ప్రాణాలను పణంగా పెట్టొద్దని పలమనేరు శాసనసభ్యుల అమరనాథ్ రెడ్డి సూచించారు. కళ్యాణ రేవులో గల్లంతయిన యువకుడు యూనుస్ కుటుంబీకులను స్థానిక టిడిపి నేతలతో కలిసి శనివారం ఆయన పరామర్శించారు. గత మూడు రోజులుగా యూనుస్ ఆచూకీ లభించకపోవడం పై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చాలా దురదృష్టకరమైన మరియు ఎంతో బాధాకరమైన సంఘటనని అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను పరామర్శించి తామంతా అండగా ఉన్నామని భరోసా కల్పించారు. అదేవిధంగా గల్లంతైన యువకుని గాలింపు చర్యలపై పోలీస్ మరియు ఫైర్ అధికారులతో ఆయన ఫోన్లో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రజలు మరియు యువత ప్రమాదకర ప్రాంతాల్లో ప్రాణాలకు తెగించే సాహసాలు చేయొద్దన్నారు. సెల్ఫీలు, స్టంట్స్ కోసం ప్రాణాల మీదకి తెచ్చుకొని కన్నవారికి కడుపుకోత మిగిల్చవద్దని యువతకు హితవు పలికారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో జలపాతాలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. ఈ పరామర్శ కార్యక్రమంలో నాయకులు ఆర్వీ బాలాజీ,సుబ్రహ్మణ్యం గౌడ్, గిరిబాబు, నాగరాజు, ఖాజా పీర్, బిఆర్మి కుమార్, శ్రీధర్,సుధాకర్, చిన్నీ, జిలాని, సాధిక్, నదీం తదితరులున్నారు.

## ఆకతాయిల మాయమాటలకు లొంగకండి.. న్యాయమూర్తి లిఖిత



**పలమనేరు, మేజర్‌న్యూస్** పలమనేరు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ న్యాయమూర్తి వావిలి ఆదినారాయణ ఆదేశాల మేరకు గంగవరం మండలం జి.ఎల్.ఎన్ ఫారం, హై స్కూలు నందు నైస్ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో జూనియర్ సివిల్ న్యాయమూర్తి లిఖిత మాట్లాడుతూ....బడి ఈడు పిల్లలందరూ ఖచ్చితంగా విద్యను అభ్యసించాలని తెలిపారు. బాల్య వివాహాలు,ఉమెన్ ట్రాఫికింగ్ గురించి, ప్రస్తుతం ఉన్న యూట్యూబ్లో, ఫేస్బుక్లలో కొత్త పరిచయమైన వ్యక్తులతో సన్నిహితంగా ఉండడం సరికాదు అని తెలిపారు. పిల్లలకు ఫండమెంటల్ రైట్స్ అండ్ డ్యూటీస్ గురించి క్లుప్తంగా వివరించారు. కొత్త వ్యక్తులు పరిచయమైనప్పుడు వాళ్ళ యొక్క మాయమాటలకు ఆశపడి భవిష్యత్తును నాశనం చేసుకోకండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్. భాస్కర్,సీనియర్ న్యాయవాది ఆరిఫుల్లాఖాన్, గంగవరం మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, హై స్కూల్ హెచ్.ఎం. విజయకుమార్, ఉపాధ్యాయులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

**అక్టోబరు 20న టిటిడి స్థానిక ఆలయాల్లో**

# దీపావళి ఆస్థానం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం, శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయాల్లో అక్టోబరు 20వ తేదీ దీపావళి సందర్భంగా శాస్త్రోక్తంగా ఆస్థానం నిర్వహించనున్నారు.

### శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో..

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయ ప్రాంగణంలోని శ్రీ పుండరికవల్లి అమ్మవారి ఆలయం నుండి సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల మధ్య నూతన వస్త్రాలు, దీపాలు తీసుకువచ్చి స్వామివారికి సమర్పిస్తారు. అనంతరం దీపావళి ఆస్థానం నిర్వహించనున్నారు.

### శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో

శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో దీపావళి సందర్భంగా రాత్రి 7 నుండి 8 గంటల వరకు దీపావళి ఆస్థానం నిర్వహించనున్నారు. దీపావళి సందర్భంగా సోమవారం రాత్రి 7 గంటలకు తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం నుండి నూతన వస్త్రాలు, దోశపడి, దీపాలు తీసుకువచ్చి శ్రీకోదండరామస్వామివారికి సమర్పిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించే సహస్ర కలశాభిషేకంసేవ, హనుమంత వాహనసేవను టిటిడి రద్దు చేసింది.

### శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో..

కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో దీపావళి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు దీపావళి ఆస్థానం నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా ఉదయం 8 నుండి 9 గంటల వరకు శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరుగనుంది. సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు.

## డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్‌కు సన్మానం



**పలమనేరు మేజర్ న్యూస్** అన్నమయ్య జిల్లాలోని కదిరి ప్రాంతానికి చెందిన బలిజ సంఘం నాయకులు డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ ను సేలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమేష్ రాయల్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధన్వంతరి వేడుకలు

**– శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు**



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నాయి బ్రాహ్మణులు ఆవులపాటి శ్రీనివాసులుచే ధన్వంతరి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మద్దెల గురుమూర్తి, మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ సిరాజ్ భాష రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైయస్సార్ పార్టీ, శ్రీవారి సురేష్, కంఠ ఉదయ్,చిందేపల్లి భాస్కరయ్య,మునిరామయ్య, ఆవులపాటి వెంకటేష్ ఆవుల పార్టీ కిషోర్ రాఘవేంద్ర, కార్తీక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని చెక్కునత్తం సచివాలయంలో దసరా, ఆయుధ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అనంతరం పారిశుధ్య కార్మికులకు కానుకలు పంపిణీ చేసి దసరా, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, స్థానిక నాయకులు బీరప్ప, మునిరత్నం, తిమ్మప్ప, బాలు, వెంకటాచలం, రమేష్, పంచాయతీ కార్యదర్శి మురళి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులతో కూడిన**

# జాబితాను సిద్ధం చేయండి

**మేయర్ డాక్టర్ శిరీష**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలోని ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులతో కూడిన జాబితా(మినిట్స్)ను సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులకు సూచించారు. జరగబోవు కౌన్సిల్ సమావేశంలో చర్చించనున్న మినిట్స్ పై కమిషనర్ ఎన్. మౌర్య అధ్యక్షతన అన్ని విభాగాల అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో అన్ని వార్డులకు సంబంధించిన అభివృద్ధి పనులు తదితర వాటితో సిద్ధం చేసిన జాబితాను వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రామానికంగా తీసుకుని వాటిని పరిష్కరించేలా చూడాలని తెలిపారు. అలాగే అన్ని వార్డులకు ప్రాధాన్యతనిస్తూ జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ఆయా వార్డులోని కార్పొరేటర్లు ఇచ్చిన వినతులను, నగరంలో పర్యటించిన సమయంలో ప్రజలు తెలిపిన సమస్యలను, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను పరిష్కరించేలా జాబితా సిద్ధం చేశామని తెలిపారు. ఏవైనా మార్పులు, చేర్పులు చేసి తుది జాబితా సిద్ధం చేయాలని మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్. సి. మునికృష్ణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వరరావు, మేనేజర్ హాసిమ్, డి.ఈ లు, ఏసీపీ లు పాల్గొన్నారు.

## కాంతారావు సినిమా ఉత్తమ క్యారెక్టర్ అవార్డును సొంతం చేసుకున్న ఏకాంబరం

**చిన్నారిని ఆశీర్వదించిన గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపాలక్ష్మి**



**ఎస్ఆర్పురం మేజర్ న్యూస్:** పాన్ ఇండియా మూవీ కాంతార సినిమా లో ఎస్ఆర్ పురం మండలం వెంకటాపురం పంచాయతీ పొదలపల్లి గ్రామానికి చెందిన ఏకాంబరం ఉత్తమ క్యారెక్టర్ విలన్ గా అవార్డు రావడం జరిగింది. దీంతో ఏకాంబరం తమ స్వగ్రామంలో గంగాధర నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి చేతులు మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కృపాలక్ష్మి మాట్లాడుతూ సినిమా రంగంలో ఉత్తమ ప్రతిభ చూపి మరిన్ని అవార్డులను సొంతం చేసుకోవాలని అన్నారు. గ్రామస్తులు సైతం ఏకాంబరం నటనను ప్రశంసించారు. అలాగే ఏకాంబరం మనవుడు తేజస్ జన్మదిన వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గురువారెడ్డి, మండల కన్వీనర్ మనీ, ఎంపీపీ సరిత జనార్ధన్, స్థానిక సర్పంచ్ విజయ, నాయకులు కాలప్ప, మహేష్,సుధాకర్, జయ, రఘు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛను కాపాడండి



**పలమనేరు మేజర్ న్యూస్** అన్నమయ్య జిల్లా మొలకలచెరువులో వెలుగు చూసిన నకిలీ మద్యం కుంభకోణం పై ఇటీవల దినపత్రిక లో వరుస వార్త కథనాలు ప్రచురితమయ్యాయి. ఇందులో ఏవైనా పొరపాట్లు ఉంటే.. పాలకుల గాని అధికారులు కానీ ఖండించాల్సింది పోయి పత్రికపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారు. ఇందులో భాగంగానే పత్రిక కార్యాలయానికి వెళ్లి సోదాలు చేయడం,ఎడిటర్ కి నోటీసులు ఇచ్చి వేదించడం రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని పాత్రికేయులపై కేసుల నమోదు చేయడం జరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యంలో ఏమాత్రం ఆమోదయోగ్యమైన విషయం కాదు. ఇలాంటి చర్యలు ప్రజల్లో తప్పుడు సంకేతాలు తీసుకెళ్లడంతో పాటు.. భారత రాజ్యాంగం కల్పించిన భావవ్యక్తీకరణ హక్కును కూడా కాలరాయడమే అవుతుంది. కావున దీనిని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఏపీయూడబ్ల్యూజే) చిత్తూరు జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తోంది. ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా ప్రభుత్వం – పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము. అనంతరం ఆర్డీవో కార్యాలయం కి వెళ్లి అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ఆదిశేషయ్య, మురళి, రమేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**కుప్పం,మేజర్న్యూస్:** భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బీజేపీ కుప్పం ఇన్చార్జ్ తులసి నాథ్ పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటాలని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కుప్పం ఏరియా ఆసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ విజయ్ కుమారి ఆధ్వర్యంలో 1400 మొక్కలను నాటారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటుకోవాలని వారు సూచించారు.మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. అంతే కాకుండా విరివిగా వర్షాలు పడి పంటలు కూడా పుష్కలంగా పండుతాయి అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు.

## క్షతగాత్రులకు విజయబాబు ఆర్థిక సాయం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో గాయపడి కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉన్న ఒక కుటుంబానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు ఆర్థిక సాయం అందించారు. శనివారం మండల కేంద్రంలోని ఆది ఆంధ్రువాల్లో నివసిస్తున్న భార్యభర్తలు వేణుగోపాల్, అలేఖ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాళ్లు విరిగి ఇబ్బందులు పడుతున్నారు ఇది తెలుసుకున్న విజయ్ బాబు శనివారం వారింటికి వెళ్లి వారిని పరామర్శించి బియ్యం, నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సాయం అందించారు. వారు త్వరలో కోలుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల గిరిజన సేవా సంఘం ప్రెసిడెంట్ ప్రవీణ్ పూల, జడ్పీ హై స్కూల్ చైర్మెన్ షబ్బీర్, ఇంకా కృష్ణ ముదిరాజ్, శివ రాయల్,సుబ్రహ్మణ్యం, కిట్టు రాయల్ పాల్గొన్నారు.

